విద్యుత్ శాఖకు అపార నష్టం

రాజమహేంద్రవరం సర్కిల్ ఆఫీస్ పరిధిలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అపార నష్టం వాటిల్లిందని ఎపి ఇపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి తెలిపారు. 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రాలు1, 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలు 102, 33 కెవి ఫీడర్లు-85, 11 కెవి ఫీడర్లు-537, 33 కెవి విద్యుత్ స్తంభాలు-18, 11 కెవి విద్యుత్ స్తంభాలు-254, ఎల్‌టి విద్యుత్ స్తంభాలు-301, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్లు-178 దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. తుపాను వల్ల దెబ్బతిన్న విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ ఫీడర్లు, విద్యుత్ స్తంభాలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించామని వెల్లడించారు.

కళ్లెదుటే నీటి పాలైన వరి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కర్షకులకు నిత్యం కష్టాలు తప్పడం లేదు. ఒకపక్క ప్రభుత్వ నిర్లక్ష్యం, మరోవైపు పెరుగుతున్న పెట్టుబడులతో అన్నదాతలు నిరంతరం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇంకోవైపు ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలకు గురవుతున్నారు. ఈ సమయంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం అలక్ష్యం ప్రదర్శిస్తోంది. దీంతో వారికి కన్నీరే మిగులుతోంది. పెట్టిన పెట్టుబడులు కోల్పోయి గగ్గోలు పెడుతున్నారు. తుపాను కారణంగా జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోని రైతాంగం తీవ్రస్థాయిలో నష్టపోయింది. అధికారులు పంట నష్టం అంచనాలను తయారు చేసే పనిలో ఉన్నారు. తమ కళ్లెదుటే పంట కుళ్లిపోతుండగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిబంధనల కారణంగా పరిహారానికి నోచుకోకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. పంట కోయకుండా ఉండి 33 శాతానికి పైగా నష్టం జరిగితేనే పరిహారం అందించేలా నిబంధనలు ఉన్నాయి. కానీ జిల్లావ్యాప్తంగా వేలాదిమంది రైతులు యంత్రాల సాయంతో కోసి ధాన్యాన్ని కల్లాల్లో రాశులపై ఉంచారు. ఇవి పలు ప్రాంతాల్లో తడిసి ముద్దవడంతో 50 శాతానికి పైగా నష్టం వాటిల్లింది. వీటికి పరిహారం ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో అన్నదాతలంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కళ్లాల్లో ఉన్న నీటిని, పొలాల్లో ఉన్న వర్షపు నీటిని బయటకు తీసేందుకు నానా తంటాలు పడుతున్నారు. మిగిలి ఉన్న పంటను దక్కించుకునేందుకు ఆపసోపాలు ఎదుర్కొంటున్నారు.

రైతులకు అదనపు ఖర్చు

మిగిలి ఉన్న పంటను కాపాడుకోవడానికి రైతులపై అదనపు ఖర్చు తప్పడం లేదు. పొలాల్లో నీటిని బయటకు తీసుకురావడానికి కూలీలకు ఎకరాకు రూ.2 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తుంది. కళ్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు సైతం అదనపు ఖర్చు ఎక్కువ అవుతోందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 2.6 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిని వేయగా ఇప్పటి వరకు 1.34 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తి చేసిన రైతులు పంట ఒబ్బిడి చేసుకున్నారు. జిల్లాలో దాదాపుగా అన్ని మండలాల్లో

పంటకు నష్టం వాటిల్లింది. వ్యవసాయ శాఖ అధికారుల ప్రాథమిక అంచనా లెక్కల ప్రకారం కోయకుండా ఉన్న 30,287 ఎకరాల్లో పంట నెలకొరిగింది. 17 వేల ఎకరాల్లో పంట పూర్తిగా ముంపునకు గురైంది. సుమారు 2 వేల ఎకరాల్లో పంట పనలపై ఉండిపోయింది. సుమారు 50 వేల ఎకరాల్లో వరి పంట తుపాను ప్రభావానికి గురై 50 నష్టం వాటిల్లింది. ఇందులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33 శాతానికి పైగా నష్టం ఉంటేనే పరిహారం అందుతోంది. దీనిలో భాగంగా 41,702 ఎకరాలకు పరిహారం ఇచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మెట్ట మండలాల్లో 450 ఎకరాల్లో అపరాలకు నష్టం జరిగింది. 1,260 ఎకరాల్లో పత్తికి, 5,157 ఎకరాల్లో శనగ పంటకు, 67 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

కొనుగోలు ఆలస్యం

రెండున్నర ఎకరాలు సాగు చేసాను. మూడు రోజుల పాటు తేమ శాతాన్ని తగ్గించేలా ధాన్యాన్ని ఆరబెట్టాను. రైతు భరోసా సిబ్బంది ధాన్యాన్ని తీసుకెళ్లడానికి వస్తామని చెప్పినా రాలేదు. ఈ లోగా వర్షాలు మొదలయ్యాయి. రాశిగా వేసి ఉంచగా చుట్టూ నీరు చేరింది. ఎంత నష్టం వచ్చిందో తీస్తేనే గానీ తెలియదు. వర్షానికి ముందే ధాన్యం తీసుకెళ్లి ఉంటే నష్టం రాకపోవును.

- ఆకుల సత్యనారాయణ, రామవరం, జగ్గంపేట.

పంటంతా నేలంటింది

15 ఎకరాలు కౌలుకు తీసుకుని ఎకరాకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టాను. చివరిలో ఇలా తుపాను ధాటికి ఎక్కువ శాతం పంట నేలను తాకింది. 50 శాతం నష్టం వచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఆదుకోకపోతే అప్పులే మిగిలేలా ఉన్నాయి.

- బెజవాడ దివాణం, కౌలు రైతు, సామర్లకోట.

వేగవంతంగా తుపాను నష్టాల గణన

ప్రజాశక్తి-కాకినాడ

తుపాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో జిల్లాలో సహాయక చర్యలు, పంట, ఆస్తిని నష్టాల గణన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో తుపాను అనంతర పరిణామాలపై తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. తుపాను కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక, పౌల్ట్రీ, మత్స్య రంగాలు, రోడ్లు భవనాలు, విద్యుత్ సరఫరా, ఇరిగేషన్, డ్రైయిన్ల తదితర వ్యవస్థలకు జరిగిన నష్టం అంచనాలు, తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణకు ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి అమరావతి నుంచి తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో తుఫాను కారణంగా 12 వేల హెక్టార్ల విస్తీర్ణంలోలో వరి పంటలు నేల కొరిగాయని, 7 వేల హెక్టార్లలో పంటలు ముంపునకు లోనైయ్యాయని కలెక్టర్ సిఎస్‌కు వివరించారు. 726 హెక్టార్లలో ఉద్యాన పంటలు ప్రభావితమైయ్యాయని, ఇందులో 309 హెక్టార్లలో కూరగాయ పంటలు, 225 హెక్టార్లలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. కాకినాడ డివిజన్‌లో 102, పెద్దాపురం డివిజన్లో 170, వెరసి జిల్లాలో 272 ఇళ్లకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తుపాను భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయని, ఉధతి తగ్గిన వెంటనే ఈ నెల 11 నుంచి నష్టాల ఎన్యూమరేషన్ నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ పి.సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఎస్ఇ హరిప్రసాద్‌బాబు, ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు, పెద్దాపురం డివిజన్ ఇఇ రామ్‌గోపాల్, డ్రైయిన్స్ ఇఇ కె.ఏడుకొండలు, డిఎస్ఒ ఎంవి.ప్రసాద్, ఆర్‌డిఒలు ఇట్ల కిషోర్, జె.సీతారామారావు, అధికారులు పాల్గొన్నారు.

9లోపుగా దరఖాస్తుల ఆన్‌లైన్

ప్రజాశక్తి-కాకినాడ

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును ఈ నెల తొమ్మిదో తేదీ లోపుగా ఆన్‌లైన్ చేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్ఒ, కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో గురువారం ఎఇఆర్ఒలు, బిఎల్ఒలతో ఆయన సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారణ చేసుకున్నాక ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సమయం దగ్గర పడుతున్నందున వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ఓట్ల కోసం వచ్చిన దరఖాస్తులు, నాన్ ట్రేస్డ్‌తో పాటు వివిధ దశల్లో ఉన్న ఇతర దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంలో బిఎల్ఒలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శక, దోష రహిత ఓటర్ల జాబితాను రూపొందించడంలో బూత్ లెవెల్ ఆఫీసర్లదే కీలకపాత్ర అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులను సంప్రదించి ఎన్నికల విధులను మరింత బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎఇఆర్ఒలు సీతాపతిరావు, మురళీకృష్ణ, నాగశాస్త్రులు, జాన్‌బాబు, జి.వరహాలయ్య పాల్గొన్నారు.

మహిళా లబ్ధిదారులకు ఆటోల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

డిఆర్‌డిఎ సెర్ప్ విభాగంలో మహిళా శక్తి ఉన్నతి పథకం ద్వారా అర్హులైన ఆరుగురు ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు ఆటోలను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతి మహిళా శక్తి కార్యక్రమం ద్వారా 90 శాతం బ్యాంకు రుణం, మరో 10 శాతం లబ్ధిదారుని రుణంతో రూ.రెండు లక్షల 80 వేల విలువైన ఆటోను వడ్డీ, సబ్సిడీ లేకుండా అర్హులకు అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఆటోను అందుకున్న మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకొని వారి ఉన్నత స్థితికి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళా అభ్యుదయానికి వారి ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిపిఎంలు బి.వెంకటేశ్వరరావు, పి.అశోక్ భరత్, వివి.పద్మావతి, వివిఆర్.రాయ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పిఎఫ్ సొమ్ము కోసం మెస్ వర్కర్స్ ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిజిహెచ్‌లో మెస్ కార్మికుల జీతాల నుంచి కట్ చేసిన పిఎఫ్ వాటా సొమ్మును కార్మికుల పిఎఫ్ ఖాతాలో జమ చేయాలని కోరుతూ జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పిఎఫ్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ధర్నాలో యూనియన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, మెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై.శంకర్, ఎ.ఏడుకొండలు మాట్లాడారు. జిజిహెచ్‌లో దాదాపు 25 ఏళ్ల నుంచి పేషెంట్లకు వేడివేడి ఆహారాన్ని అందించడంలో మెస్ వర్కర్లు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారని చెప్పారు. అటువంటి కార్మికులకు నూతనంగా వచ్చిన కాంట్రాక్టర్ దాదాపు 8 నెలల కాలం నుంచి రూ.7 లక్షల పైబడి పిఎఫ్ సొమ్మును కార్మికుల జీతాల నుంచి మినహాయించుకుని పిఎఫ్ ఖాతాకు జమ చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ వద్ద ఉన్న పిఎఫ్ సొమ్మును ఖాతాకు జవయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కార్మికులు పిఎఫ్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీను, విజయ్, సురేష్, వీరబాబు, రాజశేఖర్, దుర్గ, వెంకటేశ్వరరావు, నాని, రమేష్, భద్రం పాల్గొన్నారు.

పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ఇవిఎంలపై ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్, పెద్దాపురం

ఎన్నికల్లో ప్రజల ఓట్ల నమోదుకు వినియోగించే ఇవిఎంలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇవిఎంల డెమోనేషన్ ఆఫీసర్‌లు మహేష్, జగన్నాథం తెలిపారు. సామర్లకోట మున్సిపాలిటీ, మండలంలోని వేట్లపాలెంలో, 113, 114, 116, 117 బూత్‌ల పరిధిలో గురువారం ఓటర్లకు ఇవిఎంలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్లో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డెమోనేషన్ ఆఫీసర్ మహేష్‌తో పాటు, మున్సిపల్ టిపిఒ ఫణికుమార్. ఆర్.ఐ సురేంద్ర కుమార్, విఆర్ఒ నల్లజర్ల మురళీ కృష్ణ, తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఇవిఎంల నిర్వహణ, ఓటు హక్కు వినియోగంపై డెమోనేషన్ ఆఫీసర్ జగన్నాథం అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో ఓటర్లకు డెమో ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి, ఓటర్లు పాల్గొన్నారు.

పంట నష్టాల పరిశీలన

తుపాను వల్ల దెబ్బ తిన్న పంటలను పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం పరిశీలించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

సామర్లకోట రూరల్ ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అచ్చంపేట, గొంచాల, కొప్పవరం, ఉండూరులో నీట మునిగిన పంటలను పరిశీలించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయన వెంట తాటికొండ అచ్చిరాజు, మండల వైస్ ఎంపిపి పేర్నిడి వెంకట రాయుడు, వీరంరెడ్డి నాని, వింటి కృష్ణ, వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య, విఆర్ఒ ఖాదర్ వలీబాషా పాల్గొన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి అచ్చంపేట, గొంచాల, నవర, ఉండూరు, వికె.రాయపురంలో దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ఆయన వెంట పిట్టా జానకి రామారావు, బిక్కిన రాజశేఖర్, కొప్పిరెడ్డి నాగబాబు, పబ్బినీడి ఈశ్వరరావు ఉన్నారు.

తాళ్లరేవు టిడిపి రైతు నాయకులు కాశి ఈశ్వరుడు మొలకలు వచ్చిన వరి కుప్పలను పరిశీలించారు. గట్టు మీద ఉన్న వరి కుప్పలను వ్యవసాయ అధికారులు పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి మేలు చేయాలని ఈశ్వరుడు కోరారు. ఆయన వెంట రైతులు నున్న శ్రీను, రావూరి చక్రం, నేల సత్యనారాయణ, సత్యం, గోపాలకష్ణ తదితరులు ఉన్నారు. పంట పొలాల్లో నీరు దిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రత్యేకాధికారి విజయశాంతి తెలిపారు. జి.వేమవరం, చొల్లంగి, తాళ్ళరేవు, పోలేకుర్రు ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. పలు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ ఎస్.పోతురాజు, వ్యవసాయ అధికారి ప్రశాంతి, జి.వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, యర్రంనీడి అప్పారావు, దెయ్యాల సత్యనారాయణ, బూరెల వెంకటరాజు, గర్రే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి కొండవరం ఇందిరానగర్‌లో 50 ఇళ్లు ధ్వంసమైన నేపథ్యంలో బాధిత కుటుంబాలను ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు పరామర్శించారు. 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు బాధితులకు అందించారు. తహశీల్దారుతో మాట్లాడి ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయం వెంటనే వచ్చే విధంగా చూడాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధ్వంసమైన ఇళ్ల పునర్నిర్మాణం కోసం తన సహాయ సహకారాలు అందజేస్తాన్ని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గుబ్బల తులసి కుమార్, కొండవరం ఎంపిటిసి బుజ్జి, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైసిపి నాయకులు కారే శ్రీనివాస్, దావీద్, సానా నాగు నాయకులు పాల్గొన్నారు.

పెద్దాపురం ముంపునకు గురైన పొలాలను హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరిశీలించారు.కట్టమూరు, కాండ్రకోట గ్రామాల్లో ఆయన పర్యటించారు. డిఎల్‌డిఒ కెఎన్‌వి.ప్రసాదరావు, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిడిఒ బత్తిన అశోక్ కుమార్, తహశీల్దారు వజ్రపు జితేంద్ర, వ్యవసాయ అధికారి కె.సంజయ్‌కుమార్, ఏలేటి అనంతలక్ష్మి, వినుకొండ వీర విష్ణుచక్రం, కంటే వీరరాఘవరావు, కట్టమూరు సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం పాల్గొన్నారు.

కాజులూరు నష్టపోయిన పంట పొలాలను ప్రత్యేకాధికారి, డిఎల్‌డిఒ అన్నామణి పరిశీలించారు. శీల, ఒంటితాడి పరిధిలో మండల వ్యవసాయ అధికారి అశోక్, తహశీల్దారు సత్యనారాయణ, ఎంపిడిఒ రత్నరాజుతో కలిసి ఆమె పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు చేదువాడ, తర్లంపూడి గ్రామాల్లో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఎం

కరప : వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని నడకుదురు, పెనుగుదురు, కరప, వేములవాడ, వాకాడ, వలసపాకలలో గురువారం పార్టీ నాయకులు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా కౌలు రైతులు చిన్న సన్నకారు రైతులు బాగా నష్టపోయారన్నారు. తాము పరిశీలించిన 6 గ్రామాల్లో నాలుగు దశల్లో పంట ఉందన్నారు. రైతులు ఖర్చులు భరించలేక పొలాలలోనే కుప్పలు వేసి ఉంచడంతో మోకాళ్ల లోతు నీటిలో ఉండిపోవడంతో ఒక్కొక్క కుప్పలో 15 బస్తాలు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు పెట్టుబడులు కలిసొచ్చే విధంగా ఉండేందుకు ఉపాధి హామీలోని కూలీలను రైతు పనులకు వినియోగించాలన్నారు. ఇప్పటికే మాసూలు చేసిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కోత కోయని వరి పొలాలను నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మురుగు కాలవలు సరిగా లేని కారణంగా వర్షపు నీరు దిగడానికి మరో వారం రోజులు పడుతుందని ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు మురుగునీరు దిగేందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు రైతులతో మాట్లాడారు. మండలంలో 14,200 ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, ఇప్పటివరకు 12,800 ఎకరాల్లో కోతలు పూర్తవ్వా సుమారు 9 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం మిల్లులకు చేరిందని చెప్పారు. ఇంకా పొలం గట్లపై తడిసిన ధాన్యం రాశులు ఉన్నాయని ఈ ధాన్యం రాశులను వెంటనే నిబంధనలు సడలించి మిల్లులకు పంపించాలని ఆయన కోరారు.

వరి పనలను పరిశీలిస్తున్న రాజశేఖర్, రాజబాబు

కార్టూ'నిజం'





జ్యోతుల నుంచి నియామక పత్రం అందుకుంటున్న బద్ది సురేష్

తెలుగు యువత ఉపాధ్యక్షునిగా బద్ది

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

టిడిపి తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా బద్ది సురేష్‌ను నియమించినట్టు మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. మండలంలోని జె.కొత్తూరుకు చెందిన బద్ది సురేష్ పార్టీలోకి చేరిన అనతి కాలంలోనే పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. పార్టీలో కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. తనకు అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, మండపాక అప్పన్నదొర, షేక్ వల్లి పాల్గొన్నారు.

తుపాను బాధితులకు సాయం అందజేత

ప్రజాశక్తి-కోటనందూరు

తుపాను ప్రభావంతో నష్టపోయిన బాధితులకు టిడిపి తుని నియోజకవర్గ ఇన్‌ఛార్జి యనమల దివ్య గురువారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. తొండంగి మండలం బెండపూడిలో ఎన్‌టిఆర్ కాలనీలో బాధితులకు ఆమె బియ్యం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత మూడు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాల నివాస ప్రాంతాల్లోనికి వర్షపు నీరు పోవడం తోపాటు, చేతికి అందించిన పంట నీటలో మునిగిపోయి తీవ్ర మనోవేదనలతో ఉన్న బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో కోటనందూరు, తొండంగి, తుని రూరల్ ప్రాంతాల్లో సుమారుగా వందలాది ఎకరాల్లో పంట నేలమట్టం అయ్యిందన్నారు. వరి కోతల కోసిన పనులు వరదనీరు ఉధృతికి కొట్టుకుపోయాయని, రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలినాటి శేషగిరి, మోత్కూరు వెంకటేష్, సుబ్బయ్య చౌదరి పాల్గొన్నారు.

నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న యనమల దివ్య

సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

సంక్షేమ పథకాలే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన అందిస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ తెలిపారు. గురువారం ఉప్పాడ సచివాలయం 2లో పరిధిలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో సుదర్శన్ మాట్లాడారు. 2024లో మళ్లీ జగన్ ప్రభుత్వం రావడం తథ్యమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పత్రాలను అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, ఎంపిటిసి రాంబాబు, బుజ్జి, ఇనుమర్తి భగవాన్, మెరుగు బుజ్జి, చిన్న, పితాని కాశీ జెడ్‌పిటిసి గుబ్బల తులసి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయుధ దళాల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ విశ్రాంత ఉద్యోగి రామారావు మాట్లాడుతూ సాయుధ దళాలు దేశ రక్షణ కోసం చేస్తున్న త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు అండగా ఉండడానికి ఏటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపు కుంటా మన్నారు. మన భారత సైన్యం, వైమానిక దళం, నావికాదళం దేశ సరిహద్దులను కాపాడటమే కాక దేశంలోని అంతర్గతంగా జరిగే అనేక విపత్కర పరిస్థితులను చక్కదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ దేశ ప్రజల ధన, మాన ప్రాణాలను రక్షించడంలో ముందు వరుసలో ఉంటాయన్నారు. వరదలు, భూకంపాలు సంభవించినప్పుడు ప్రాణాలకు తెగించి సైనికులు ప్రజలను కాపాడతారన్నారు. ఉగ్రవాదులను అరికట్టడంలో సైన్యం విశేష కృషి చేస్తుందని రామారావు తెలిపారు. మాజీ సైనిక ఉద్యోగి కె.శ్రీరామ్ మాట్లాడుతూ మూడు సర్వీసులకు చెందిన రంగులతో స్టిక్కర్ జెండాలు, కారు జెండాలను సాధారణ ప్రజలకు అందించి ప్రతిఫలంగా విరాళాలు సేకరించి సైనిక కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తామన్నారు. వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్, మాజీ సైనికోద్యోగులు, వాకర్స్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పెద్దాపురంలో బియ్యం స్వాధీనం చేసుకున్న విఆర్‌ఓ

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్, పెద్దాపురం

కొవ్వూరు మండలం కాపవరం శివారు గోవర్ధనగిరి మెట్ట సమీపంలో హర్ష టీ హబ్ ఎదురుగా జాతీయ రహదారిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం నుంచి కాకినాడ వెళ్తున్న లారీలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఆ లారీని తనిఖీ చేయగా 12 వేల కేజీల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని నిడదవోలు ఎంఎల్‌ఎస్ గొడౌన్‌కు తరలించారు. తహశీల్దార్ గొలుగూరి బాపిరాజు ఫిర్యాదు మేరకు సరుకు యజమాని తొండపు శ్రీనివాసరెడ్డి, జంగారెడ్డిగూడెం లారీ యజమాని మహంకాళి శ్రీనివాస రావులపై కేసు నమోదు చేశారు.

పెద్దాపురం పట్టణంలోని సుబ్బయ్యపేటలోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 10 బస్తాల రేషన్ బియ్యాన్ని గురువారం విఆర్‌ఓ లీలా ప్రవీణ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలు సచివాలయానికి ఇచ్చిన సమాచారం మేరకు విఆర్‌ఓ అక్కడికి వెళ్లి పరిశీలన జరిపి రేషన్ బియ్యంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై తహశీల్దారులకు నివేదిక పంపిస్తున్నట్లు విఆర్‌ఓ ప్రవీణ తెలిపారు.

సారా కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వివిధ గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు గురువారం దాడులు నిర్వహించి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ పి.అశోక్ మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం బౌరువాకలో బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒమ్మంగిలో ఐదు లీటర్ల సారాతో వ్యక్తిని, తామరాడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని, గోనేడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, సిబ్బంది కృష్ణారావు, వెంకన్నదొర, దొరబాబు, వెంకటేశ్వరరావు, వీరభద్రరావు, రాజు, రాంబాబు ఉన్నారు.

రామవరంలో బోల్తా కొట్టిన కారు

అదుపుతప్పి కారు బోల్తా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరం వద్ద గురువారం హైవేపై కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలుకు చెందిన ఐదుగురు మహిళలు కారులో విశాఖపట్నం వెళ్తున్నారు. రామవరం వద్దకు వచ్చేసరికి హైవే పక్కన ఉన్న డ్రెయినేజీ గట్టును ఢీ కొట్టి బోల్తా కొట్టింది. కారులో ఉన్న మహిళలు చిన్న, చిన్న గాయాలతో బయటపడ్డారు. వీరిని ప్రయివేటు బస్సులో విశాఖకు పంపేశారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ తరచూ భార్యని వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ర్యాలి గ్రామానికి చెందిన జగత పద్మనాగమణిసాయికుమారికి అదే గ్రామానికి చెందిన జగతరాంబాబుతో 2019లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకలతో పాటు, ఇతర లాంఛనాలు పెట్టి కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్నాళ్లు సజావుగానే సాగింది. వీరికి పాప, బాబు ఉన్నారు. ఇటీవల కాలంలో అదనపు కట్నం తేవాలంటూ అత్త, భర్త రాంబాబు ఆమెను వేధిస్తున్నారు. భర్త రాంబాబు రోజూ తాగొచ్చి భార్య పద్మను వేధిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక ఆమె గురువారం పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బి.కిరణ్‌కుమార్ తెలిపారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వృద్ధులకు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సిహెచ్.సరస్వతి సౌజన్యంతో గురువారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులకు దుప్పట్లు ఎంతో ఉపయుక్తమని చెప్పారు. సమాజ సేవలో ఎంతో సంతృప్తి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

సర్వేయర్ రాతపరీక్ష ఫలితాల విడుదల

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డైరెక్టరేట్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఫీల్డ్ సర్వేయర్ పోస్టులకు సంబంధించి ఈ నెల 3న జరిగిన రాతపరీక్ష ఫలితాలను వ్యవసాయశాఖ కార్యదర్శి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎల్.కుమార్ విడుదల చేశారు. యానాం నుంచి పేరాబత్తుల వీరబాబు, శ భక్తి, దొక్కాడి సోమశేఖర్, పోతుల రవిచీప్, గిడ్డి రామకృష్ణ, కొల్లు రంజిత్ కుమార్, చిర్రాపూరి వంశీకృష్ణ, పేరాబత్తుల నాగభూషణం ఎంపికయ్యారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రకాశరావు

సైన్స్ కాంగ్రెస్‌లో నవోదయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

యానాం నవోదయ విద్యాలయ విద్యార్థులు సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ కనబరిచి రెండు బహుమతులను గెలుచుకున్నారని ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాష్ రావు తెలిపారు. హైదరాబాదులో ఈ నెల 1, 2 తేదీల్లో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో చెద పురుగులు నివారణకు సహజ సిద్ధమైన వనరులను ఉపయోగిస్తూ మాస్టర్ మేడ శివాజీ చేసిన రీసెర్చ్ బేస్డ్ ప్రాజెక్ట్‌కు ప్రథమ స్థానం లభించిందన్నారు. వివిధ రీజియన్లలో 32 మందిని సెలెక్ట్ చేసి జాతీయ స్థాయి చిల్డ్రన్స్ కాంగ్రెస్కు పంపుతామన్నారు. విద్యార్థులకు సహకరించిన సాంబశివ రావు, లక్ష్మయ్య, పైడి రాజు, రాహుల్ ద్వివేదీని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ స్టాఫ్ అభినందించారు.

సాయం అందిస్తున్న చందన నాగేశ్వర్

తుపాను బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- కడియం

తుపాను కారణంగా ఇళ్లు ధ్వంసమైన బాధితులకు వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందననాగేశ్వర్ గురువారం ఆర్థిక సాయం అందించారు. కడియం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం తరుపున సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.సుజాత, నాయకులు గిరజాల బాబు, వై.స్టాలిన్, దొంతంశెట్టి భద్రయ్య, సాకా పట్టాభి, సాకా సురేష్, ఊటుకూరు శైలజ తదితరులు పాల్గొన్నారు.

సింగవరంలో 'గడప గడపకూ...'

ప్రజాశక్తి - సీతానగరం

సింగవరం గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలను అందించారు. అందజేశారు. సింగవరంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. సింగవరం గ్రామంలో గడిచిన నాలుగేళ్ల కాలంలో రూ.3.59 కోట్లతో వివిధ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రూ.28.78లక్షలతో నాడు-నేడు పథకంలో భాగంగా గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఆధునికీకరిస్తున్నామన్నారు. రూ.67 లక్షలతో రెండు ఓవర్ హెడ్ ట్యాంక్‌లను నిరిస్తున్నామన్నారు. గ్రామంలో అవసరమైన చోట డ్రెయినేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జగన్మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలన్నారు. అనంతరం వంగలపూడి గ్రామంలో యానాదుల కాలనీలో అకాల వర్షాలు వలన ముంపు గురైన 17 మంది కుటుంబాలకు ఆయన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

పలు కుటుంబాలకు కన్నబాబు పరామర్శ

ప్రజాశక్తి -కరప

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. తొలుత వేములవాడ పంచాయితీ, సిరగలపల్లిలంకలో వైసిపి నేత విత్తనాల శ్రీను గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కరపలో ఇటీవల మరణించిన మేడిశెట్టి అప్పారావు కుటుంబ సభ్యులు ఆకుల శ్రీనివాస్, రాజబాబు అనిశెట్టి నారాయణ ప్రసాద్‌ను పరామర్శించారు. అనంతరం నక్కా లక్ష్మయ్య ఇటీవలే మరణించగా వారి కుమారుడు రామదాసు, శ్రీనివాస్‌ను పరామర్శించారు. వారి మృతికి ఆన ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, వైస్ సర్పంచ్ భోగి రెడ్డి సూర్యనారాయణ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లను పరిశీలిస్తున్న మద్దిపాటి వెంకటరాజు

కూలిన ఇళ్లను పరిశీలించిన మద్దిపాటి

ప్రజాశక్తి -దేవరపల్లి

తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దేవరపల్లి మండలం సంగాయిగూడెం గ్రామంలో ఇల్లు కూలిపోయిన బాధితులను టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తుపాను దాటికి కూలిపోయిన ఇండ్లను సందర్శించి వారిని పరామర్శించారు. అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్, టిడిపి నాయకులు యుద్దనపూడి బ్రహ్మారాజు, ధోనిల్లి గంగాధర్ రావు, రవీంద్ర, కరటూరి శరత్, దంపన పోయిన బ్రహ్మారాజు పాల్గొన్నారు.

అధికారులతో మంత్రి రాజా సమీక్ష

ప్రజాశక్తి-కోటనందూరు

తుపాను ప్రభావం వల్ల గత మూడు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన పంటను అంచనా వేసి త్వరితగతిన ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం తునిలో మంత్రి తన కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అంతా సమన్వయంతో పని చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకున్నారని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తడిసిపోయిన మొక్కలు వచ్చిన, తడిసిన ధాన్యాన్ని, రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి రైతులకు నేరుగా రైతు ఖాతాలోకే నగదును జమ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అడ్వైజర్ లంక ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సుర్ల రాజు, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాకినీడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, పోతల లక్ష్మణ్, వ్యవసాయ శాఖ బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజా

దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్షం కురిసినప్పుడల్లా స్థానిక పాల అప్పారావు సెంటర్ నుంచి ప్లీడర్ల వీధి మీదుగా దర్గా సెంటర్ వరకు మురుగు వాసనతో దుర్వాసన కొడుతోంది. సినిమా సెంటర్ నుంచి దర్గా సెంటర్ మీదుగా కోట ముందు చెరువులో కలిసే మురుగు నీటి, వర్షం నీటి ప్రవాహ డ్రైన్ అనేకచోట్ల ఆక్రమణలకు గురి కావడంతో మురుగునీరు ప్రవహించే దారి లేక పూడుకు పోతోంది. వర్షాలు కురిసినప్పుడు డ్రైన్లలో పేరుకుపోయిన మురుగు వర్షపు నీటిలో కలిసి ఈ ప్రాంతంలో రహదారి నిండా పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఐదేళ్లుగా ప్రజలు ఈ దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు డ్రైన్లలో ప్రవహించే దారి లేక వారం రోజులపాటు సత్రం వీధికి వెళ్లే పాల అప్పారావు సెంటర్లో నీటి మడుగుగా మారిపోవడంతో రహదారిలో రాకపోకలు ఆగిపోతున్నాయి.

ఇంటింటికీ తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేసి ప్రజలందరికీ సమృద్ధిగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. చదలాడ గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.23 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పథకానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ ఒబిలి శెట్టి అబ్బాయి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే వీర రాఘవరావు, గోపు మురళి, వినుకొండ వీర విష్ణు చక్రం, కాశీ విశ్వనాథం, ఆనంద్, గణేష్, రాజబాబు, తుమ్మల అచ్యుతరామయ్య, సుందర్‌రెడ్డి రాజు, లక్కాకుల కృష్ణ, వెంకన్న బాబు, వేమన దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు అన్నదానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సూర్యారావు పేట మత్స్యకార ప్రాతంలో వారం రోజులుగా తుపానుతో జీవన భృతి కోల్పోయిన వారికి కటకంశెట్టి ప్రభాకర్ తన ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేశారు. 123 రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్‌తో స్థానిక లైట్ హౌస్ వద్ద 300 మంది మత్స్యకారులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాపకులు మాట్లాడుతూ టిడిపి యువనేత నారా లోకేష్ తుపాను ప్రభావిత బాధితులను ఆదుకోవాలనే పిలుపు మేరకు తమ కటకంశెట్టి ఫౌండేషన్ తరుపున అన్నదానం చేశామని తెలిపారు.

జగనన్న కాలనీ స్థలాలు పరిశీలిస్తున్న సత్యప్రభ

నీట మునిగిన ఇళ్ల స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు నీట మునిగిన నేపథ్యంలో టిడిపి ప్రత్తిపాడు ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ టిడిపి, జనసేన కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు చాలా చోట్ల నిరుపయోగంగా మారాయన్నారు. తగు విచారణ జరిపించి ఇళ్ల నిర్మాణాలకు అనువైన ప్రాంతంలో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వరి పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస ప్రసాద్, మైరాల కనకారావు, బొదిరెడ్డి గోపి, ఎండగుండి నాగబాబు, వైభోగుల సుబ్బారావు, టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

DIRECTORATE OF SCHOOL EDUCATION
MIDDAY MEAL SCHEME
1511/DD/MDM/E-Tender/2023-24 Puducherry, the 7th December 2023.
PROCUREMENT OF MILLETS COOKIES AND MILLETS CHIKKIES
Directorate of School Education, Government of Puducherry, Invites e-tender in two bid system (Technical Bid and Financial Bid) for supply of Millets cookies and Millets Chikkies for provision of evening Millets snacks Scheme in Puducherry, Karaikal, Mahe and Yanam regions. Last date is 18-12-2023. For details visit https://schooledn.py.gov.in & https://pudutenders.gov.in
Sd/- (P.PRIYTARSHNY)
Director of School Education
No. 494/DIP/Ad(Press)/2023-24

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ
ఆర్.ఆర్.నగర్, ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్, కాకినాడ
పబ్లిక్ నోటీసు
సి.నెం. 953/2022/కావుడా, తేది: 08-12-2023
ఇండస్ట్రియల్ ల్యాండ్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకై అభ్యంతరాలు / సూచనలు కోరుట
పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఈ క్రింది తెల్పిన హద్దులలో ఉన్న సర్వే నెం. 188/5, 188/6ఎ ఈ క్రింది హద్దుల మధ్య ఉన్న స్థల విస్తీర్ణము ఎ. 7-00 సెంట్లు మరియు 28,328 చ॥మీటర్‌లు పెద్దాపురం మున్సిపాలిటీ ఆమోదిత మాస్టర్ ప్లాన్ జి.ఓ.యం.ఎస్. నెం. 284, యమ్.ఎ.&యు.డి. తేది. 23-05-2003 ప్రకారము ఇండస్ట్రియల్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకు కొరకు ముసాయిదా నోటీసు జారీ చేయుటకు ప్రభుత్వము వారు సూచనలు జారీ చేసియున్నారు. దీనికి సంబంధించిన జి.టి.పి. నెం. 02/2023/కావుడా, పెద్దాపురం మున్సిపాలిటీ కార్యాలయము నందు పరిశీలన కొరకు లభ్యముగా గలదని, పైన తెలిపిన వినియోగము మార్పు చేయుటపై ఏవిధమైన అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 దినములలోపున స్పెషల్ చీఫ్ సెక్రటరీ టూ గవర్నమెంటు, వెలగపూడి, అమరావతి గారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.
పడమర: ప్రస్తుతం 83-0 నుండి 91-0 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాను రోడ్డు పెద్దాపురం మున్సిపాలిటీ నుండి కట్టమూరు గ్రామం (పెద్దాపురం మాస్టర్ ప్లాను ప్రకారం 100-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
ఉత్తరము: ప్రస్తుతం 25-0 నుండి 33-0 అడుగుల వెడల్పు గల పుంత రోడ్డును గుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రకారం 60-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
తూర్పు: వెదుల వారి భూమి.
దక్షిణం: గొల్లాబత్తుల వారి భూమి, సదరు భూమికి ఆనుకుని ప్రస్తుతము అప్రూవ్డ్ లే-అవుట్ నెం. 1/2017/1062/GUDA/DPMS ఉన్నవి.
సం/- కె.సుబ్బారావు
వైస్ ఛైర్మన్, కావుడా- కాకినాడ

అంబేద్కర్‌కు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి-పిఠాపురం

స్థానిక మంగమ్మ రావుపేటలో ఎపి మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు గురువారం ఘనంగా నివాళి అరింపచారు. అంబేద్కర్ 67వ వర్ధంతి నేపథ్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు మాట్లాడుతూ దేశ పౌరులందరూ స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగంలో అనేక చట్టాల ద్వార పౌర హక్కులను పొందు పరిచారని చెప్పారు. ఆయన కల్పించిన చట్టాల ద్వారా భారతదేశం ప్రపంచంలో అత్యంత ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతోందన్నారు. హిందూకోడ్ బిల్ చట్టం ద్వారా స్త్రీలకు పురుషులతో సమానంగా కల్పించారని, సమాజానికి దూరంగా వెలి వేసిన నిమ్నకులాలకు విముక్తి కలిగించటానికి రాజ్యాంగంలో రిజర్వేషన్ కల్పించారని కొనియాడారు.

ప్రకటన
In the Court of the Principal Junior Civil Judge, Tanuku
I.A. 1548/2022 in O.S. 261/2015
Between:
Petitioners/ Plaintiffs:
Yandapalli Satya Tulasi Dhana Lakshmi & Another
Respondents/ Defendants:
Kola Ramulu & Others
Respondent No.3:
Kola Rama Krishna, S/o. Ramulu, Thatched Shed, Near Panchayat Office, Karanam gari Street, Nadupalli - 534475.
పై నెంబర్ గ్రంథములో Petitioner, Plaint, Decree, Judgement లో Schedule Amendment నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు నోటీసు ఆర్డరు వేయగా మీరు రెస్పాండెంట్ నెం.3 నోటీసు తీసుకొనకుండా Evade చేయుచున్నందున ప్రకటన వేసిన లగాయితు 30 రోజులలోగా పై కోర్టు వారి యెదుట హాజరై Vakalat దాఖలు చేయవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.
As per Decree:
Penugonda with in the Sub Registrar of Penugonda.
To be Amended:
Nadupalli with in the sub Registrar of Nidadavolu.
Tanuku **D.RADHA**
Dt:07-12-23 Advocate, Tanuku

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 1వ అదను జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 4/2023
O.S. No. 292/2022
Between:
Morampudi Seetharamayya @ Ramesh ...DHr
And
Marni Satyaveni ...JDr
సదరు పై నెంబరు గ్రంథమున ఈ దిగువ నుదహించిన షెద్యూలు ఆస్తికి **ది. 21-12-2023 ఉదయం 10.30 గం॥లకు** వేలపు యిస్తిహారు వగైరాలకు లోబడి మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట వేలం పాట నిర్వహించబడును. కావున లోకులెల్లరు సదరు వేలం పాట నందు పాల్గొనవచ్చును. ఇతర వివరములకు DHr అడ్వకేట్ ఆఫీసు నందు సంప్రదించవచ్చును.
షెద్యూలు: తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబు-రిజిష్టి, జి.మేడపాడు గ్రామపంచాయతి, సర్వే నెం. 463/3, య. 0-45 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: ప్రత్తిపాటి లలితకుమారి గారి భూమి. **పడమర:** పుంత. **దక్షిణం:** కడియం శ్రీనివాసరావు గారి భూమి. **ఉత్తరం:** గుమ్మళ్ళ వెంకట్రావు గారి భూమి. సమస్త ఈజిమెంటు హక్కులతో.
పిటీషనరు/ DHr విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 20,00,000/-
JDr విలువ: NIL
N.S.R.N.CHOWDARY
Advocate & Notary
కాకినాడ Kakinada
ది. 13-11-23 Cell: 9848222565

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 33/2023 in O.S. No. 750/2011
Between:
Ganisetti Vijaya Veera Venkata Srya Satyanarayana @ Chantibabu ...*Plaintiff*
AND
Eeda @ Veedhi Kanaka Durga Prasad (died) & Others
2. Veedhi Visalakshi, W/o. late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House wife, D.No. 23-18-167, 3rd Street, Lalithanagar, Ward No.12, Rajahmundry.
3. Veedhi Sudhakar, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No.12, Rajahmundry.
4. Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry.
...*2, 3, 4 Respondents*
పై నెంబరు పిటిషన్‌లో 2, 3, 4 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **బి.శ్రీనివాస్**
08-12-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 86/2023, I.A. 88/2023
I.A. 89/2023, I.A. 2/2020
O.S. 117/2018
Between:
పిటీషనరు (వాది): దేగల అబ్బులు
Vs
రెస్పాండెంట్లు (ప్రతివాదులు):
1) దేగల లాజర్ (died0
2) తిరుమలరెడ్డి కృపమ్మ
3) దేగల కుమారి
4) వడ్లమూడి నాగేశ్వరరావు (died)
5) దేగల లక్ష్మి
6) వడ్లమూడి బుజ్జమ్మ
7) వడ్లమూడి సన్యాసిరావు
8) వడ్లమూడి కుసుమ
To: రెస్పాండెంట్లు
R-6: వడ్లమూడి బుజ్జమ్మ, W/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం.
R-7: వడ్లమూడి సన్యాసిరావు, S/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
R-8: వడ్లమూడి కుసుమ, D/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు IA's Sec 5, abatement LRs పిటిషన్నులో 4వ రెస్పాండెంటు చనిపోయినందున 6, 7, 8వ రెస్పాండెంట్లు అయిన మిమ్ములిని వారసులుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్నులో 6, 7, 8వ రెస్పాండెంట్లుకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పేపరు ప్రకటన ఇవ్వబడినది. కాబట్టి **ది. 08-12-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లు** లగాయితు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును. యిందుమూలముగా తెలియజేయడమైనది.
A.VENKATA RAO
కొవ్వూరు Advocate, Kovvur
ది.01-12-23 Cell: 9440425623

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 44/2019 in O.S. No. 537/2006
Between:
DHR/ వాది:
శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం, కానూరు తరుపున కార్యనిర్వహణాధికారి
మరియు
JDR/ ప్రతివాది: కోపెల్ల దుర్గారావు
JDR: Kopella Durga Rao,
S/o. Satyanarayana, Kanuru, Peravali Mandal, E.G.Dist., A.P. 534 329.
పై నెంబరు వారంటు గ్రంథమునందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అనగా పేపరు ప్రకటన ద్వారా నోటీసులు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
//By Order//
కొండూరి అనంత పద్మనాభం
ఇందుకూరి వెంకట నరసింహరాజు
వాది తరపు న్యాయవాదులు
ది.01-12-23 తణుకు, సెల్: 948193227

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 59/2023, O.S. No. 37/2023
బిట్వీన్:
బోకా మణికంట -వాది
అండ్
భీమవరపు చంటిబాబు -ప్రతివాది
ప్రతివాది అడ్రసు: భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెద మంగియ్య, వయస్సు 62 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.
పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెదమంగియ్య అనే మీకు కోర్టు సమనులు ఎన్నిమార్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా కోర్టులో ది. 03-01-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 03-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేవలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
గణపతినగర్, సామర్లకోట
సెల్: 8555051549

పడిపోయినవి
కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణం, నాగమల్లి తోట జంక్షన్, నియర్ లైఫ్ లైన్ హాస్పటల్, డో.నెం. 70-2-148/9 కాపురస్తులు రేవు ధన్‌రాజ్ పాల్ గారి కుమారుడు రేవు ప్రసాద్‌బాబు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై మీ యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు రేవు ప్రసాద్‌బాబు ది. 06-11-2023న కాకినాడ సినిమా రోడ్‌లో గల ట్రాఫిక్ పోలీసు స్టేషన్ 1 లో డ్యూటీకి అటెండ్ అయ్యి, నా క్లయింటుకు జగన్నాధపురం, మున్సిబ్ గారు జంక్షన్ వద్ద ట్రాఫిక్ డ్యూటీ వేయగా, నా క్లయింటు తన టూ వీలర్ పెట్రోల్ ట్యాంక్ పైన కవర్లో చిన్న నల్ల బ్యాగ్‌లో కాకినాడ తిమ్మాపురం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ గల రెండు చెక్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్, ఎ.టి.ఎం. కార్డ్, H.D.F.C., బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ పెట్టుకొని వెళ్ళినారు. జగన్నాధపురం మున్సిబ్ గారు జంక్షన్ వద్ద డ్యూటీలో సుమారు గంటన్నర తరవాత బండి కవర్‌లో చూసుకొనగా పెట్టిన చిన్న నల్ల బ్యాగ్ లేదు. తరువాత ఎంత వెదికినా దొరకలేదు. సదరు చెక్ బుక్‌లకు సంబంధించిన ఎకౌంటు నంబర్ 10357924002, సుమారు ఈ రెండు చెక్ బుక్‌ల్లో 12 చెక్కు ఉంటాయి.
కావున పైన తెలిపిన చెక్ బుక్కు, బ్యాంకు పాస్‌బుక్, ఎటిఎం కార్డ్, ఆధార్ కార్డ్ ఉన్న చిన్న నల్ల బ్యాగ్ ఎవరికైనా దొరికిన ఎడల వారు ఈక్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయవలెను. అట్లు చేసిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడును.
వందే విజయ్ రాజ్‌కుమార్, అడ్వకేట్
డో.నెం. 18-8-23/1, కో-ఎక్సెల్ ఆఫీస్ వెనుక
గణపతినగర్, సామర్లకోట-533440
సెల్: 8555051549